# ప్రజలకు చేరువగా ప్రభుత్వ వైద్యం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- మెట్‌పల్లిలో ఆరోగ్య ఉపకేంద్రాల భవన నిర్మాణానికి శంకుస్థాపన



మెట్‌పల్లి: ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి, అక్టోబర్ 8: ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో వైద్య రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం మెట్‌పల్లి పట్టణంలో ఐదు ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల సారం ఒక్కటే

కోరుట్ల, అక్టోబర్ 8: అన్ని మత గ్రంథాలు శాంతిని ప్రబోధిస్తాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కింగ్స్ గార్డెన్‌లో మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని జమాతే ఇస్లామీ హింద్ ఏర్పాటు చేసిన 'మానవతకు మహోదయం జీవితం' అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భిన్న సంస్కృతులు, మతాలు, జాతులు, కులాలు కలబోసిన భారతదేశంలో ప్రజలంతా సుఖ శాంతులతో జీవనం గడించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జువ్వాడి నర్సింగరావు, అహ్మద్ అబ్దుల్ నయీం, తోట నారాయణ, రుద్ర శ్రీనివాస్, గౌసుర్ రెహమాన్, అబ్దుల్ హఫీజ్, జమాతే ఇస్లామి హింద్ పట్టణాధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

మారుతీనగర్, అక్టోబర్ 8: దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. పట్టణంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఏటా నిర్వహించే ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించి దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అంతకు ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మహాజన్ నర్సింహులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా కుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, దీక్షాపరులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## అస్రా జిల్లా లీగల్ కో ఆర్డినేటర్‌గా రాజేంద్రప్రసాద్



రాజేంద్రప్రసాద్

కోరుట్ల, అక్టోబర్ 8: పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కటుకం రాజేంద్రప్రసాద్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, అవేర్‌నెస్ (అస్రా) జిల్లా లీగల్ కో -ఆర్డినేటర్‌గా ఆదివారం నియమితులయ్యారు. ఈమేరకు సంస్థ వ్యవస్థాపకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది హబీబ్ సుల్తానా అలీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రక్షణ చట్టం గురించి వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, వారి హక్కులకు భంగం కలుగకుండా న్యాయపరంగా నష్టపరిహారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని రాజేంద్రప్రసాద్ తెలిపారు. రాజేంద్రప్రసాద్ నియామకంపై సంస్థ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శివకుమార్, జిల్లా అధ్యక్షుడు గట్ల ప్రకాశ్, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## దేవీ శరన్నవరాత్రుల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మండలి సభ్యులు

కోరుట్ల, అక్టోబర్ 8: పట్టణంలోని గణేశ్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో ఆదివారం దుర్గా శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని మండలి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ, స్థానిక త్రిశక్తి మాత ఆలయంలో ఏటా దుర్గా శరన్నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆలయ నిర్మాణాన్ని కార్తీక మాసంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్షుడు కటుకం గణేశ్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, టీయూడబ్ల్యూజే ఐజేయూ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రామ్ గోపాల్, సభ్యులు గండ్ర లింగన్న, కస్తూరి రాజేశ్వర్, కటుకం గంగారాం, సంకు అశోక్, చింత కృష్ణస్వామి, పోతని రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చింతకింది నర్సయ్య వర్ధంతి



కొండాపూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

మేడిపల్లి, అక్టోబర్ 8: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చింతకింది నర్సయ్య 34వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ నర్సయ్య అమర్ రహే అంటూ పాటలు పాడుతూ నినాదాలు చేశారు. జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు చింతకింది శేఖర్, నాయకులు ఎదులాపురం గంగరాజం, మొనుగూరి హన్మంతు, బొల్లె లక్ష్మణ్, ఎర్రండి భూమయ్య, అడ్లగట్ట గణేశ్, అడ్లగట్ట రాజేందర్, అల్లె రాజేశ్, కర్రె గంగారాం, చింతకింది తుక్కారం, రాంపెల్లి రవి, ఇట్టె జనార్దన్, ఇట్టె శివ, పారకొండ గంగాధర్, తాటిపాముల చిన్నన్న, మానుపాటి సత్యం, సుధబోయిని చిన్న గంగన్న, పిట్టల నారాయణ, ఎదులాపురం శ్రీను, ఎండీ మహ్మద్, చిట్యాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఇంటింటా ఆరోగ్య సర్వే



ఆరోగ్య సర్వే చేస్తున్న ఆర్పీ, వార్డు ప్రత్యేకాధికారి, బీఆర్‌ఎస్ నేత

మారుతీనగర్, అక్టోబర్ 8: పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు, ప్రత్యేక వార్డు అధికారులు ఇంటింటా తిరిగి అంటు వ్యాధులు, జ్వరపీడిత కలిగిన కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. అదే విధంగా ఇంటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ సర్వేలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రిసోర్స్‌పర్సన్లు, ప్రత్యేక వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్ర భవనాల నిర్మాణానికి శంకుస్థాపన



మెట్‌పల్లి రూరల్ : జగ్గసాగర్‌లో శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 8: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, జగ్గసాగర్, వేంపేట, మేడిపల్లి గ్రామాల్లో ఎన్‌హెచ్‌ఎం నిధులు రూ.20 లక్షల చొప్పున రూ. 80 లక్షలతో చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ పనులకు ఎంపీపీ మారు సాయిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ దవాఖానల అభివృద్ధికి అధిక నిధులను వెచ్చిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నియోజకవర్గంలోని మెట్‌పల్లి, కోరుట్ల ప్రభుత్వ సామాజిక వైద్యశాలల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కోరుట్లలో వంద పడకల దవాఖానను ఇటీవలే వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించి పేదలకు సర్కారు వైద్యాన్ని మరింత చేరువ చేశారని గుర్తుచేశారు. కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, సర్పంచులు పీసు తిరుపతిరెడ్డి, బద్దం సుగుణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, ఏఎన్‌ఎంలు, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 8: సాతారం, వేంపల్లి, మల్లాపూర్, సిరిపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, మొగిలిపేట గ్రామాల్లో సుమారు రూ.1.20 కోట్ల నిధులతో హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైద్య రంగం అభివృద్ధికి పెద్దపీట వేసిందని, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో మండల వ్యాప్తంగా ఎనిమిది హెల్త్ సబ్ సెంటర్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరితగతిన సెంటర్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు బొడ్డు సుమలత, వనతడపుల నాగరాజు, బిట్ల సరోజన, భూక్యా గోవింద్‌నాయక్, బద్దం సరిత, ఎంపీటీసీలు గుగ్గిలావత్ భూమి, ఆకుతోట రాజేశ్, ఏనుగు రాంరెడ్డి, ఒస సత్తమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.



మల్లాపూర్: హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ



అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 8: వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1990-91వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆటపాటలతో గడిపారు. అనంతరం అనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల పరిశీలన



మురుగునీటిని పరిశీలిస్తున్న ఎంపీడీవో

కథలాపూర్, అక్టోబర్ 8: అంబారిపేట, తుర్తి, కలికోట గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో జనార్దన్ ఆదివారం పరిశీలించారు. ఆయా వాడల్లో తిరిగి మురుగు కాలువలను శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. రోడ్ల పక్కన మురుగు నీరు నిల్వ ఉంటే ఆయిల్‌బాల్ వేయించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, మహేశ్ ఉన్నారు.

## మెట్‌పల్లి ఎస్ఐగా చిరంజీవి



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ చిరంజీవి

మెట్‌పల్లి, అక్టోబర్ 8: మెట్‌పల్లి ఎస్ఐగా చిరంజీవి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి ఎస్ఐ శ్యామ్‌రాజ్ మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా అక్కడి ఎస్ఐ చిరంజీవి మెట్‌పల్లికి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు.